సాక్షి
భద్రాద్రి కొత్తగూడెం

సోమవారం । 14 । ఏప్రిల్ । 2025



ఆన్‌లైన్ అవస్థలు..

నేటితో గడువు ముగియనుండగా సర్వర్ డౌన్ కావడంతో రాజీవ్ యువ వికాసం దరఖాస్తు దారులు అవస్థపడుతున్నారు. 8లో



లోక రక్షకుడికి...

జిల్లాలోని పలుచర్చీల్లో మట్టల ఆదివారం పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వీధుల్లో ర్యాలీలు నిర్వహించారు. 9లో

వాతావరణం

గరిష్టం / కనిష్టం 39° / 25°

జిల్లాలో సోమవారం పగలు ఎండ తీవ్రత అధికంగా ఉంటుంది. సాయంత్రం అక్కడక్కడా జల్లులు పడే అవకాశం ఉంది.

న్యూస్‌రీల్

పెద్దమ్మతల్లికి విశేష పూజలు



అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

పాల్వంచరూరల్: పెద్దమ్మతల్లి అమ్మవారికి ఆదివారం అర్చకులు విశేషపూజలు నిర్వహించారు. మండలంలోని శ్రీకనకదుర్గ(పెద్దమ్మతల్లి) ఆలయానికి రాష్ట్రంలో పలు ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. దీంతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. అర్చకులు విశేష పూజలు జరిపారు. క్యూలైన్ ద్వారా భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. అన్నప్రాసనలు, ఒడిబియ్యం, పసుపు కుంకుమలు, చీరలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

హైకోర్టు జడ్జి శరత్‌ను కలిసిన కలెక్టర్ జితేష్



హైకోర్టు న్యాయమూర్తి శరత్‌కు మొక్కను అందజేస్తున్న కలెక్టర్ జితేష్ వి.పాటిల్

బూర్గంపాడు: హైకోర్టు జడ్జి శరత్‌ను కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందించారు. భద్రాచలం వచ్చిన న్యాయమూర్తిని ఐటీసీ గెస్ట్‌హౌస్‌లో కలిశారు. జిల్లాలోని పరిస్థితులపై వారు కొద్దిసేపు ముచ్చటించారు.

వెంకన్న సన్నిధిలో నూజివీడు జడ్జి పూజలు

ఎర్రుపాలెం: తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధి గాంచిన జమలాపురం శ్రీ వేంకటేశ్వరస్వామి వారిని ఏపీలోని నూజివీడు స్పెషల్ కోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి. కృష్ణమూర్తి దంపతులు ఆదివారం దర్శించుకున్నారు. ఆలయ ఈఓ కె.జగన్మోహన్‌రావు, ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాసశర్మ, వేద పండితులు శాస్త్రోక్తంగా ఆలయ మర్యాదలతో వారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీవేంకటేశ్వరస్వామి వారిని, శ్రీఅలివేలు మంగ, శ్రీపద్మావతి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు స్వామివారి శేష వస్త్రాలు, ప్రసాదం అందించి ఆశీర్వదించారు.

నేటి ప్రజావాణి రద్దు

సూపర్‌బజార్(కొత్తగూడెం): డాక్టర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని సోమవారం సెలవు కావడంతో కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈవిషయాన్ని గమనించి దరఖాస్తులు అంజేయడానికి కలెక్టేట్‌కు రావొద్దని కలెక్టర్ సూచించారు.

నేటి గిరిజన దర్బార్ రద్దు

భద్రాచలంటౌన్: భద్రాచలం ఐటీడీఏలో ప్రతి సోమవారం నిర్వహించే గిరిజన దర్బార్ కార్యక్రమాన్ని ప్రభుత్వ సెలవు రోజు కావడంతో రద్దు చేసినట్లు ఐటీడీఏ పీఓ బి.రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఐటీడీఏ కార్యాలయంలోని యూనిట్ అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండరని, గిరిజనులు గమనించి అర్జీలు సమర్పించేందుకు కార్యాలయానికి రావద్దని పేర్కొన్నారు.

పర్యాటకుల జలవిహారం



కిన్నెరసాని జలాశయంలో విహరిస్తున్న సందర్శకులు

పాల్వంచరూరల్: పర్యాటక ప్రాంతమైన కిన్నెరసానిలో పర్యాటకులు ఆదివారం సందడి చేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి పర్యాటకులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. డ్యామ్‌పైనుంచి జలాశయాన్ని, డీర్ పార్కులోని దుప్పులను వీక్షించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆనందోత్సాహాల నడుమ గడిపారు. 362 మంది పర్యాటకులు కిన్నెరసానిలోకి ప్రవేశించగా, వైల్డ్‌లైఫ్ శాఖ రూ.13,285 ఆదాయం లభించింది. 250 మంది బోటు షికారు చేయగా, టూరిజం కార్పొరేషన్ సంస్థకు రూ.10,180 ఆదాయం లభించినట్లు నిర్వాహకులు తెలిపారు.

స్పాట్ వాల్యూయేషన్ కేంద్రంలేక..
వ్యయప్రయాసలు



ఖమ్మంలోని పదో తరగతి స్పాట్ వాల్యూయేషన్ కేంద్రం వద్ద ఉపాధ్యాయులు(ఫైల్)

- ఖమ్మంలోనే పదో తరగతి పరీక్ష పేపర్ల మూల్యాంకనం
- దశాబ్దం కావొస్తున్నా జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయని అధికారులు
- అలవెన్సులు సరిపోక ఏజెన్సీ ఉపాధ్యాయుల ఇక్కట్లు

భద్రాచలం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏర్పడి దశాబ్దం కావొస్తున్నా జిల్లా కేంద్రంలో పదో తరగతి పరీక్షా పేపర్ల మూల్యాంకన (స్పాట్ వాల్యూయేషన్)కేంద్రం ఏర్పాటు చేయలేదు. దీంతో మారుమూల ఏజెన్సీ దూర ప్రాంతాల నుంచి ఉపాధ్యాయులు ఎగ్జామినర్లుగా ఖమ్మం జిల్లా కేంద్రంలో జరిగే స్పాట్‌కు వెళ్లి విధులను నిర్వర్తించాల్సి వస్తోంది. పలుమార్లు ఉపాధ్యాయ సంఘాలు విన్నవించినా జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారులు నిర్లక్ష్యం వీడటంలేదు.

ఏజెన్సీ ఉపాధ్యాయుల తిప్పలు

ఖమ్మంలోని సెయింట్ జోసెఫ్ పాఠశాలలో స్పాట్ వాల్యూయేషన్ నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం జిల్లా నుంచి సుమారు 150 ఉపాధ్యాయులు వెళ్లి అక్కడ విధులు నిర్వర్తిస్తున్నారు. మణుగూరు, చర్ల వంటి మారుమూల ప్రాంత ఉపాధ్యాయులు ఖమ్మం వెళ్లి, అక్కడ వారు ఇచ్చే అలవెన్సులతో విధులను నిర్వర్తించడం భారంగా మారుతోంది. వసతి, భోజనం తదితర ఖర్చులకు ప్రభుత్వం అందచేసే రోజువారీ వేతనం సరిపోవటం లేదని ఎగ్జామినర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కేంద్రం కొత్తగూడెంలో స్పాట్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తే లాడ్జి, ఆహార ఖర్చుల ఆదాతో పాటు ఇంటి నుంచి వచ్చి వెళ్లే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. కొత్త జిల్లాల ప్రాతిపదికన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మూల్యాంకన కేంద్రానికి ప్రత్యేకంగా సెంటర్ కోడ్, అసిస్టెంట్ కమిషనర్, డెవలప్‌మెంట్ అధికారులు, కావాల్సిన ఇతర వసతులు ఉన్నాయి. అయినా మూల్యాంకన కేంద్రం ఏర్పాటు చేయకపోవడంపై ఉపాధ్యాయ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. కొత్తగా ఏర్పడిన యాద్రాద్రి, సూర్యాపేట, సిరిసిల్ల వంటి జిల్లాల్లో స్పాట్ వాల్యూయేషన్ సెంటర్లను ఏర్పాటు చేశారని, కానీ భద్రాద్రి జిల్లాలో ఏర్పాటు చేయడం లేదని ఆరోపిస్తున్నారు. కలెక్టర్, డీఈఓ స్పందించి జిల్లాలో పదో తరగతి మూల్యాంకన కేంద్రం ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

పదేళ్లు కావొస్తున్నా..

2014లో జిల్లాల పునర్విభజనలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏర్పడింది. దీంతో ఐటీడీఏలో ఉన్న డీఈఓ పోస్టును జిల్లాకు కేటాయించి జిల్లా విద్యాశాఖ అధికారిని నియమించారు. పదో తరగతి, ఇంటర్ మీడియట్ వార్షిక పరీక్ష పేపర్లను నిబంధనల ప్రకారం ఇక్కడే మూల్యాంకనం చేయాలి. జిల్లా ఏర్పడి పదేళ్లు కావొస్తున్నా జిల్లా కేంద్రంలో స్పాట్ వాల్యూయేషన్ కేంద్రం ఏర్పాటు చేయలేదు. ఈ విషయంలో జిల్లా విద్యాశాఖాధికారుల నిర్లక్ష్యం వహిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పదో తరగతి పబ్లిక్ పరీక్షలతోపాటు సప్లిమెంటరీ పరీక్షల పేపర్లు.. రెండింటిని ఇక్కడే మూల్యాంకనం చేయాలి. ఇందులో కేవలం సప్లిమెంటరీ పరీక్షలకు స్పాట్ సెంటర్‌ను 2017లో నిర్వహించినా అనంతరం మళ్లీ ఖమ్మం మార్చారు. గతంలో ఇంటర్ మీడియట్ పేపర్ల మూల్యాంకనం ఖమ్మం జిల్లాలోనే ఉండగా గతేడాది నుంచి భద్రాద్రి జిల్లా కేంద్రంలోనే నిర్వహిస్తున్నారు.

ఎన్నిమార్లు విన్నవించినా...

జిల్లా కేంద్రంలో పదో తరగతి మూల్యాంకన కేంద్రం ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ఎన్నో మార్లు విన్నవించాం. అయినా ఉన్నతాధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దీని వల్ల దూర ప్రాంతాల ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

– ఎస్.విజయ్‌కుమార్, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి

కొత్త జిల్లా కావడంతో..

మూల్యాంకన కేంద్రం ఏర్పాటుకు అన్ని వసతులు కావాలి. నిపుణులైన సిబ్బంది ఉండాలి. వీటి వల్ల ఆలస్యమైంది. మూల్యాంకన కేంద్రం ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విన్నవించాం. వచ్చే ఏడాదికి అనుమతులు వస్తే జిల్లా కేంద్రంలోనే స్పాట్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తాం.

–ఎం.వెంకటేశ్వరాచారి, డీఈఓ

పడిపోతున్న బియ్యం కొనుగోళ్లు



కొనుగోళ్లు లేక వెలవెలబోతున్న బియ్యం దుకాణం

- విక్రయాలపై సన్నబియ్యం పంపిణీ ప్రభావం
- గిరాకీ తగ్గిందని చెబుతున్న వ్యాపారులు

పాల్వంచరూరల్: నిన్నామొన్నటి వరకు లాభాల పంట పండిన బియ్యం వ్యాపారం డీలా పడుతోంది. రేషన్ షాపుల ద్వారా ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న సన్నబియ్యం ప్రభావంతో కొనుగోళ్లు మందగిస్తున్నాయి. ఈ నెలలో గిరాకీ తగ్గిందని వ్యాపారులు పేర్కొంటున్నారు. జిల్లాలో సుమారు 300 పైనా బియ్యం దుకాణాలు ఉండగా, పాల్వంచలోనే 50కి పైగా బియ్యం దుకాణాలు ఉన్నాయని, అన్నింటా ఇదే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. కొత్తగూడెం, పాల్వంచ, భద్రాచలం, మణుగూరు, ఇల్లెందు, అశ్వాపురం, అశ్వారావుపేట తదితర పట్టణాల్లో బియ్యం దుకాణాలు ఎక్కువగా ఉండగా, వాటిపై ఆధారపడి సుమారు 600 కుటుంబాలు జీవనోపాధి పొందుతున్నాయి. ప్రభుత్వం ఈ నెల 1వ తేదీ నుంచి రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం సరఫరా చేస్తున్న విషయం విదితమే. ఒక్కొక్కరికి ఆరు కేజీల చొప్పున అందజేయడంతో లబ్ధిదారులు అందరూ తీసుకుంటున్నారు.

పక్షం రోజులుగా తగ్గిన కొనుగోళ్లు

ఈ నెల ఆరంభం నుంచి సన్న బియ్యం కొనుగోళ్లు తగ్గాయి. ప్రైవేట్ దుకాణాల్లో కేజీ సన్న బియ్యం కొత్తవి రూ.42కు పైగా విక్రయిస్తున్నారు. పాత బియ్యం కేజీ రూ.50 నుంచి రూ.55 చొప్పున అమ్ముతున్నారు. నూకలు కేజీ రూ.28 నుంచి రూ.30 చొప్పున విక్రయిస్తున్నారు. రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ చేస్తుండటంతో బియ్యం కొనుగోళ్లు తగ్గుముఖం పట్టాయని వ్యాపారాలు చెబుతున్నారు. జిల్లా వ్యాప్తంగా రోజుకు సుమారు రూ.50 లక్షల వ్యయం కలిగిన 10 టన్నుల బియ్యం విక్రయించేవారమని, పక్షం రోజుల నుంచి క్వింటా బియ్యం కూడా అమ్ముడుపోవడం లేదని పేర్కొంటున్నారు.

కొనుగోళ్లు తగ్గాయి



అనేక సంవత్సరాలుగా బియ్యం వ్యాపారం చేస్తున్నాను. సాధారణంగా రోజుకు 5 నుంచి ఆరు క్వింటాళ్ల బియ్యం విక్రయిస్తా. ఈ నెల 1 నుంచి రోజుకు రెండు క్వింటాలే అమ్ముడవుతున్నాయి. షాపు అద్దె రూ.10వేలు, వర్కర్‌కు రూ. 10 వేలు, కరెంట్ బిల్లు రూ. వెయ్యి ఎలా చెల్లించాలో అర్థం కావడంలేదు.

–వెంకటేశ్వర్లు, బియ్యం వ్యాపారి

ఆర్టీసీ.. ఆన్‌లైన్



ఐ-టిమ్స్ ఉపయోగిస్తున్న బస్సులు

డిపో	ఐ - టిమ్స్ బస్సులు
సత్తుపల్లి	22
ఖమ్మం	43
కొత్తగూడెం	08
భద్రాచలం	31
మణుగూరు	22
మధిర	07



ఐ-టిమ్స్‌లోని క్యూఆర్‌కోడ్

- క్యూ ఆర్ కోడ్‌తో బస్సుల్లో చెల్లింపులు
- రిజర్వేషన్ బస్సుల్లో అందుబాటులోకి ఐ – టిమ్స్
- డిజిటల్ చెల్లింపులతో నగదు లేకున్నా బేఫికర్

సత్తుపల్లి టౌన్ : ఆర్టీసీ బస్సుల్లో నగదు రహిత సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఇక బస్సుల్లో ప్రయాణికులు, కండక్టర్లు టికెట్ల సమయంలో ఎదుర్కొంటున్న చిల్లర సమస్యలకు తెరపడనుంది. ఖమ్మం రీజియన్‌లోని ఖమ్మం, మధిర, సత్తుపల్లి, కొత్తగూడెం, మణుగూరు, భద్రాచలం ఆర్టీసీ డిపోల్లోని రిజర్వేషన్ బస్సుల్లో ఐ–టిమ్స్‌ను ప్రవేశపెట్టారు. రీజియన్‌లో 530 బస్సులు ఉండగా.. 40 రాజధాని బస్సులు, 75 సూపర్‌లగ్జరీ బస్సులు, 10 లహరి బస్సుల్లో తొలివిడతగా డిజిటల్ చెల్లింపు విధానం ప్రారంభమైంది.

నూతన సాఫ్ట్‌వేర్ అనుసంధానంతో..

రిజర్వేషన్ బస్సుల్లో ఉన్న పాత టిమ్‌ల స్థానంలో ప్రస్తుతం ఛలోయాప్ పేరిట నూతన సాఫ్ట్‌వేర్‌ను అనుసంధానం చేసిన కొత్త ఐ–టిమ్ మిషన్(ఇంటర్‌నెట్ టికెట్ ఇష్యూ యింగ్ మిషన్)లు అందుబాటులోకి వచ్చాయి.

క్యూఆర్ కోడ్‌తో..

ఈ బస్సుల్లో టిమ్ మిషన్‌లోని క్యూఆర్ కోడ్‌ను ఫోన్‌పే, గూగుల్‌పే, పేటీఎం వంటి మొబైల్ యాప్‌లతో స్కానింగ్ చేసి నేరుగా టికెట్ చార్జీలను చెల్లించవచ్చు. క్రెడిట్, డెబిట్ కార్డులను ఉపయోగించే విధంగా ఆధునిక టిమ్ యంత్రాలను రిజర్వేషన్ బస్సుల్లో ప్రవేశపెట్టారు. త్వరలో రీజియన్‌లోని ఎక్స్‌ప్రెస్, పల్లెవెలుగు బస్సుల్లో సైతం ఈ నగదు రహిత చెల్లింపు విధానం అమలుకు ఆర్టీసీ సన్నద్ధమవుతోంది.

అన్ని బస్సుల్లో అమలు చేస్తాం



డిజిటల్ పేమెంట్లతో ఐ టిమ్ మిషన్లను రిజర్వేషన్ బస్సుల్లో ప్రవేశపెట్టాం. ఇది ప్రయాణీకులకు ఎంతో సౌలభ్యంగా ఉంటుంది. చిల్లర సమస్య ఉండదు. ఏ సర్వీస్‌లో ఎన్ని సీట్లు ఉన్నాయో, ప్రతీది రికార్డ్ అవుతుంది. నగదుతో పాటు, నగదు రహిత సేవలను అన్ని బస్సుల్లో అమలు చేస్తాం.

– సరిరామ్, ఆర్టీసీ రీజినల్ మేనేజర్, ఖమ్మం

మొక్కల రక్షకుడికి కన్నీటి వీడ్కోలు

అధికార లాంఛనాలతో వనజీవి అంత్యక్రియలు



ప్రచార బోర్డులతో అంత్యక్రియల్లో పాల్గొన్న కుటుంబసభ్యులు, బంధువులు



రామయ్య సతీమణిని ఓదార్చుతున్న మంత్రి పొంగులేటి


ఖమ్మంమయూరిసెంటర్/ఖమ్మంరూరల్: మొక్కల రక్షకుడు.. వృక్షాల ప్రేమికుడు వనజీవికి ఆదివారం కన్నీటి వీడ్కోలు పలికారు. పద్మశ్రీ దరిపల్లి రామయ్య పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించేందుకు కవులు, కళాకారులు, ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు, ప్రజా సంఘాల నాయకులు, గ్రామస్తులతో పాటు ఉమ్మడి ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వృక్ష సంపదను పెంచేందుకు రామయ్య చేసిన సేవలను స్మరించుకుంటూ కన్నీటి పర్యంతమయ్యారు. అధికారిక లాంఛనాలతో రామయ్య అంత్యక్రియలు నిర్వహించారు. అధికారులు మొక్కలు నాటుతూ కడసారి వీడ్కోలు పలికారు. ఖమ్మంరూరల్ తహసీల్దార్ పి.రాంప్రసాద్, ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి రామయ్య పాడె మోశారు. ఖమ్మం జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ సిబ్బందితో కలిసి వైకుంఠధామంలో మొక్కలు నాటి వందనం చేశారు. మొక్కల పెంపకం, రక్షణకు రామయ్య చేపట్టిన ప్రచార కార్యక్రమాల బోర్డులను ఆయన కుటుంబ సభ్యులు ధరించి అంతిమయాత్రలో పాల్గొన్నారు.

రామయ్య జీవితం స్ఫూర్తిదాయకం
మంత్రి పొంగులేటి

పద్మశ్రీ వనజీవి రామయ్య జీవితం స్ఫూర్తిదాయకమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డితో కలిసి ఆయన ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లిలో వనజీవి రామయ్య పార్థివ దేహానికి నివాళులర్పించారు. రామయ్య సతీమణి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వనజీవి రామయ్య మృతి దురదృష్టకరమని అన్నారు. సీపీ సునీల్ దత్, టీఎస్ ఐడీసీ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ అంతరాయాల తగ్గింపునకు చర్యలు

ఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ మహేందర్



ఫాల్ట్ ప్యాసేజ్ ఇండికేటర్ వ్యవస్థ నమూనా చిత్రం

సూపర్‌బజార్(కొత్తగూడెం): విద్యుత్ సరఫరాలో అంతరాయాల సమయం తగ్గించేందుకు 33 కేవీ, 11 కేవీ సుదూరమైన లైన్లలో ఫాల్ట్ ప్యాసేజ్ ఇండికేటర్లు ఏర్పాటు చేస్తున్నామని ఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ జి.మహేందర్ తెలిపారు. ఆదివారం ఆయన వివరాలు వెల్లడించారు. బ్రేక్‌డౌన్ సమయంలో, ప్రకృతి వైపరీత్యాలు, సాంకేతిక కారణాల వల్ల లైన్ మొత్తం తనిఖీ చేసే అవసరం లేకుండా విద్యుత్ అంతరాయం కలిగిన భాగాన్ని ఫాల్ట్ ఇండికేటర్ విభజిస్తుందని పేర్కొన్నారు. దీంతో అంతరాయం ఎక్కడ జరిగిందో వెంటనే విశ్లేషించి అక్కడికే వెళ్లి సరఫరాను పునరుద్ధరిస్తామని తెలిపారు. తద్వారా విద్యుత్ అంతరాయాల సమయాన్ని గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు. ఇప్పటివరకు జిల్లాలో 17–33 కేవీ, 47–11 కేవీ విద్యుత్ ఫీడర్లలో ఫాల్ట్ ప్యాసెజ్ ఇండికేటర్లను బిగించేందుకు సాంకేతికంగా 33 కేవీ లైన్లలో 35, 11కేవీ లైన్లలో 122 ప్రదేశాలను గుర్తించామన్నారు. నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

వణికిస్తున్న వరుణుడు



ఈదురుగాలులకు కూలిన రేకుల షెడ్డు

- జిల్లాలో పది రోజులుగా గాలివానలు
- ముమ్మరంగా సాగుతున్న వరికోతలు
- ధాన్యం కాపాడుకునేందుకు అన్నదాతల ఉరుకులు పరుగులు



పాల్వంచరూరల్ : రెడ్డిగూడెంలో ఆరబోసిన ధాన్యం రాశులపై కప్పిన పరదాలు



బూర్గంపాడు: మోరంపల్లిబంజరలో ధాన్యంపై పరదాలు కప్పిన రైతులు

బూర్గంపాడు: యాసంగి పంట చేతికి వచ్చే సమయంలో అన్నదాతలను వరుణుడు వణికిస్తున్నాడు. పదిరోజులుగా జిల్లాలో ఏదో ప్రాంతంలో గాలి దుమారంతో కూడిన వానలు పడుతున్నాయి. ప్రస్తుతం యాసంగి వరి కోతలు ముమ్మరంగా సాగుతుండగా, కోసిన ధాన్యాన్ని కల్లాల్లో ఆరబెడుతున్నారు. రోజూ సాయంత్రం వాన పడుతుండటంతో ఆరబోసిన ధాన్యం కుప్ప నూర్పి పరదాలు కప్పి కాపాడుకుంటున్నారు. మళ్లీ ఉదయం ఆరబోసుకుంటున్నారు. పగలంతా తీవ్రమైన ఎండలు, సాయంత్రం గాలి దుమారంతో కూడిన వర్షాలు రావడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. భిన్నమైన వాతావరణ పరిస్థితులు రైతులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. కొనుగోలు కేంద్రాలుగా తరలిద్దామంటే తేమశాతం ఎక్కువగా ఉందని, అక్కడ కొనుగోళ్లు జరగటం లేదు. దీంతో విసుగు చెంది రైతులు తక్కువ ధరలకే మిల్లర్లకు, వ్యాపారులకు విక్రయిస్తున్నారు. జిల్లాలో పలుచోట్ల ఆదివారం సాయంత్రం గాలి దుమారంతో కూడిన వాన పడింది. పాల్వంచ, గుండాల, కరకగూడెం, పినపాక, మణుగూరు, అశ్వాపురం, బూర్గంపాడు తదితర మండలాల్లో ఉరుములు, మెరుపులతో కూడా భారీ వర్షం కురిసింది. అశ్వాపురం మండలంలో కొన్నిచోట్ల వడగాళ్ల వానలు కూడా పడ్డాయి. రైతులు కల్లాల్లో ఆరబోసిన ధాన్యాన్ని కాపాడుకునేందుకు ఉరుకులు పరుగులతో వెళ్లి టార్పాలిన్లు కప్పుకున్నారు. బూర్గంపాడు మార్కెట్‌యార్డులో ఆరబెట్టిన ధాన్యంపై వర్షంలోనే పరదాలు కప్పుకున్నారు. యార్డులోని సిమెంట్ ప్లాట్‌ఫామ్‌లపై వచ్చే వరదను రాశుల కిందకు రాకుండా వరిపొట్టుతో కట్టలు వేసుకున్నారు.

ఉరుములు మెరుపులతో భారీ వర్షం

పాల్వంచరూరల్/అశ్వాపురం/గుండాల/చంద్రుగొండ/దుమ్ముగూడెం: పలుచోట్ల ఆదివారం ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. అనేక చోట్ల రాళ్ల పడ్డాయి. గాలిదుమారానికి పంటలు దెబ్బతిన్నాయి. కల్లాలు, కొనుగోలు కేంద్రాల్లో ఆరబెట్టిన ధాన్యం తడవకుండా రైతులు పరదాలు కప్పి ఉంచారు. కొనుగోలు కేంద్రాలను ఇంకా ప్రారంభించకపోవడంతో చేతికి వచ్చిన ధాన్యం వర్షానికి తడిసిపోతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. గాలిదుమారంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. పాల్వంచ మండలం సోములగూడెం, జగన్నాథపురం, నాగారం, పాండురంగాపురం, రెడ్డిగూడెం తదితర గ్రామాల్లో వర్షం కురవడంతో వీధుల్లో వరద ప్రవహించింది. చంద్రుగొండ మండలంలో కోత దశలో ఉన్న మామిడి, వరి పంటలకు నష్టం వాటిల్లింది. మామిడి కాయలు నేలరాలాయి. ఆళ్లపల్లి, గుండాల మండలాల్లో రాళ్ల వర్షం కురిసింది. గాలిదుమారానికి మొక్కజొన్న చేన్లు నేలవాలాయి. గత వర్షాలకు నేలమట్టమైన మొక్కజొన్న చేన్లు ఇప్పుడిప్పుడే కొద్దిగా పైకి లేస్తున్నాయని, మళ్లీ గాలి దుమారంతో పూర్తిగా పడిపోయాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈదురుగాలులకు దుమ్ముగూడెం మండలంలోని శ్రీనగర్ కాలనీ గ్రామానికి చెందిన జిలకర రమేష్ రేకులషెడ్డు ఇల్లు కూలి పడి ముగ్గురికి గాయాలయ్యాయి. ఈదురుగాలులు, వర్షానికి అశ్వాపురం మండలం తుమ్మలచెరువు ఆయకట్టు కింద కోతకు వచ్చిన వరిపొలాలు నేలవాలాయి.



వడగళ్లు

క్లుప్తంగా

శతాధిక వృద్ధురాలికి సన్మానం



లక్ష్మీనర్సమ్మతో కేక్ కట్ చేయిస్తున్న కుటుంబీకులు

జూలూరుపాడు: మండలంలోని పాపకొల్లు గ్రామానికి చెందిన శతాధిక వృద్ధురాలు పొట్ట నర్సమ్మను ఆమె కుటుంబీకులు ఆదివారం ఘనంగా సన్మానించారు. ఇటీవల లక్ష్మీన ర్సమ్మ వందేళ్ల పూర్తి చేసుకుంది. ఈ నేపథ్యం లో లక్ష్మీనర్సమ్మ నాలుగు తరాల కుటుంబీ కులు ఆమెకు శాలువా కప్పి పూలమాలలు వేసి సత్కరించారు.

జిల్లా 'కుంగ్‌ఫూ' కమిటీ ఎన్నిక




అసోసియేషన్ నూతన కమిటీ

కొత్తగూడెంటౌన్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కుంగ్‌ఫూ, మార్షల్ ఆర్ట్స్ మాస్టర్స్ అసోసియే షన్ నూతన కమిటీని ఆదివారం ప్రకాశం స్టేడి యంలో జరిగిన కార్యక్రమంలో ఎన్నుకు న్నారు. జిల్లా అధ్యక్షుడిగా ఐ.ఆదినారాయణ, కార్యనిర్వాహక అధ్యక్షులుగా ఎస్.వెంక టేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా పి.కాశీహుస్సేన్, కోశాధికారిగా బి.కనకరాజు, ఉపాధ్యక్షులుగా ఎస్‌కే హుస్సేన్‌ఖాన్, కె.శ్రీనివాస్, బి.మల్లికార్జున్, ఐ.మోహన్‌రావు, వై.సుబ్రహ్మ ణ్యం, సంయుక్త కార్యదర్శులుగా బి.బు చ్చయ్య, ఎం.రాజయ్య, హరిబాబు, ఎస్.స త్యనారాయణ, కార్యనిర్వాహక కార్యదర్శి బి.సాగర్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు లీల శ్రీని వాస్, ఎస్.సతీశ్, ఎం.దామోదర్, బాబు, వి.శ్రీకాంత్, ఎస్.రమేశ్‌ను ఎన్నుకున్నట్లు అసోసియేషన్ బాధ్యులు తెలిపారు.

నేటి నుంచి పూర్తిస్థాయి విద్యుదుత్పత్తి

అందుబాటులోకి మొదటి యూనిట్ జనరేటర్ ట్రాన్స్‌ఫార్మర్ సేవలు



చిక్కుడుగుంట ప్రాంతంలోని భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్

మణుగూరురూరల్: మండలంలోని చిక్కుడు గుంట ప్రాంతంలోని 1080 మెగావాట్ల భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (బీటీపీఎస్)లో మొదటి యూనిట్‌లో జనరేటర్ ట్రాన్స్ ఫార్మర్ సేవలు ఆదివారం నుంచి మళ్లీ అందు బాటులోకి వచ్చాయి. గతేడాది జూన్ 29వ తేదీన జరిగిన అగ్ని ప్రమాదంలో మొదటి యూనిట్ జనరేటర్ ట్రాన్స్‌ఫార్మర్ కాలిపో యిన విషయం విదితమే. పది నెలలుగా 270 మెగావాట్ల విద్యుత్ ఉత్పాదనకు అంత రాయం ఏర్పడటంతో 2024–25 వార్షిక సంవ త్సరంపై తీవ్ర ప్రభావం చూపిందనే చెప్ప వచ్చు. పది నెలల తర్వాత మరమ్మతులు పూర్తవడంతో జనరేటర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆది వారం బిగించారు. సోమవారం నుంచి బీటీపీ ఎస్ ద్వారా 1080 మెగావాట్ల విద్యుదుత్పత్తి పూర్తిస్థాయిలో జరగనున్నట్లు బీటీపీఎస్ సీఈ బిచ్చన్న తెలిపారు.

మంత్రి తుమ్మలను కలిసిన ఏపీ రైతులు



మంత్రి తుమ్మలకు పుష్పగుచ్ఛం ఇస్తున్న రైతులు

దమ్మపేట: ఏపీకి చెందిన పామాయిల్ రైతులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసి ధన్య వాదాలు తెలిపారు. ఆదివారం మండలంలోని గండుగులపల్లి నివాసంలో మంత్రి తుమ్మలను ఏపీ పామాయిల్ రైతులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి మాట్లాడారు. ఏపీలో పండిన పామాయిల్ గెలలను అప్పారా వుపేట పామాయిల్ ఫ్యాక్టరీలో క్రషింగ్ చేసేం దుకు అనుమతి ఇచ్చినందుకు గాను హర్షం వ్యక్తం చేశారు.

అంగన్వాడీ కేంద్రంపై పిడుగుపాటు

వైరా: వైరా మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో పిడుగు పడి, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అయి ప్రమాదం జరిగింది. ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షా నికి అంగన్వాడీ కేంద్రంపై పిడుగు పడటతో రికార్డులు, పిల్లల ఆట వస్తువులు, భోజన పదార్థాలు కాలి బూడిదయ్యాయి. భారీ వర్షా నికి విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పా డింది.

ఆన్‌లైన్ అవస్థలు..



ఆన్‌లైన్ సెంటర్‌లో వేచి ఉన్న దరఖాస్తుదారులు

- 'రాజీవ్ యువ వికాసం'దరఖాస్తుకు బారులు
- సర్వర్ డౌన్‌తో గంటల తరబడి నిరీక్షణ
- నేటితో ముగియనున్న గడువు

కొత్తగూడెంఅర్బన్: నిరుద్యోగులకు ఉపాధి కల్పిం చాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని గత నెల ప్రారంభించి ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ చేపట్టారు. ఈ పథకం కింద అర్హులైన వారికి రూ.4 లక్షల వరకు రుణం అందించనున్నారు. బ్యాంకులతో లింకేజీ అయిన రుణాలు, లింకేజీ లేకుండా మరికొన్ని రుణాలను అందించనున్నారు. రూ.50 వేల నుంచి రూ.4 లక్షల వరకు రుణాలకు దరఖాస్తు స్వీకరణ ప్రక్రియ కొనసాగుతోంది. అయితే దరఖాస్తులు ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు గానూ సోమవారం తో ప్రభుత్వం ఇచ్చిన గడువు ముగియనున్నది. దీంతో దరఖాస్తులు ఇంకా చేయకుండా అర్హత ఉన్న వారు మీసేవ, ఆన్‌లైన్ సెంటర్ల చుట్టూ తిరుగుతు న్నారు. మూడు రోజులుగా రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించిన సర్వర్ పూర్తిగా డౌన్ అయింది. కొన్ని సందర్భాల్లో అసలు ఓపెన్ కూడా కావడం లేదు. వివరాలన్నీ నమోదు చేసిన తర వాత సబ్‌మిట్ చేస్తే అప్రూవ్ రావడానికి ఒక్కో దరఖాస్తుకు గంట నుంచి రెండు గంటలు పడుతోం ది. దరఖాస్తు అప్రూవ్ అయితే వివరాలకు సంబం ధించి వారి సెల్‌కు సమాచారం వస్తుంది. అందుకు ఎక్కువ సమయం పడుతుండటంతో దరఖాస్తుదా రులంతా ఎప్పుడు మెసేజ్ వస్తుందోనని మీసేవ, ఆన్‌లైన్ సెంటర్లలో పగలు, రాత్రి తేడా లేకుండా వేచిచూస్తున్నారు. సర్వర్ డౌన్ కావడం, ఒక్క దరఖాస్తుకు గంటల తరబడి సమయం పడుతుండ టంతో ఆయా సెంటర్ల నిర్వాహకులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ కారణంగా చాలామంది రాజీవ్ యువ వికాసం పథకానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయడానికి ఇష్టపడడం లేదు. కొన్ని సెం టర్ల వారు ఆన్‌లైన్ చేయడం లేదని తేల్చిచెబుతుం డటంతో ఇతర సెంటర్లకు పరుగులు పెడుతున్న పరిస్థితి ఉంది. ఒక్క దరఖాస్తు ఆన్‌లైన్ చేయడానికి సెంటర్ల వారు రూ.100 వసూలు చేస్తున్నారు. ఉదయం 6 నుంచి 8 గంటల వరకు, మళ్లీ రాత్రి 11 గంటల తరువాత సర్వర్ వేగంగా పనిచేస్తోందని చెబుతున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సర్వర్ ఇబ్బంది పెట్టడం వల్ల అర్హత కలిగిన వారికి ఇబ్బందులు తప్పడం లేదు.

కార్యాలయాల్లో ఇవ్వాల్సిందే..

రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించి సర్వర్ డౌన్ కావడం వల్ల కొందరు సంబంధిత శాఖ అధికారులకు ఫోన్ చేసి అడిగితే.. ఆన్‌లైన్ కాక పోయినా కూడా వారి దరఖాస్తులను ధ్రువపత్రా లతో కలిపి పట్టణం అయితే మున్సిపాలిటీలు, మం డలం అయితే ఎంపీడీఓ కార్యాలయాల్లో ఇవ్వాలని సూచిస్తున్నారు. కానీ, అధికారికంగా ప్రకటనలు మాత్రం విడుదల చేయడం లేదు. దీంతో దరఖాస్తు దారులు అయోమయానికి గురవుతున్నారు. ఆన్‌లైన్ చేయకపోతే అసలు దరఖాస్తును పరిగణనలోకి తీసు కోరనే అనుమానం దరఖాస్తుదారుల్లో వ్యక్తమవు తోంది. అసలు పథకంపై అవగాహన కల్పించడంలో కూడా సంబంధిత అధికారులు విఫలం చెందారని, ప్రభుత్వ లక్ష్యం నీరుగారే అవకాశం ఉందని పలు వురు పేర్కొంటున్నారు. సర్వర్ డౌన్ కారణంగా చాలామంది దరఖాస్తు చేసుకోవడానికి దూరంగా ఉండాల్సిన పరిస్థితి ఉందని, గడువును పెంచి, ఆ సమయంలో పథకంపై మరింత అవగాహన కల్పిం చాల్సిన అవసరముందని పలువురు సూచిస్తున్నారు.

జిల్లాలో వచ్చిన దరఖాస్తులు..

జిల్లాలో రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించి ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఎంబీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన వారు దరఖాస్తులు చేసుకుంటున్నారు. రుణాల కోసం వ్యవ సాయ రంగాలకు చెందిన వారు అయితే 21 నుంచి 60 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న వారు, వ్యవసాయేతర రంగాలకు చెందిన రుణా లకు అయితే 21 నుంచి 55 ఏళ్ల మధ్య వయస్సు కలిగిన వారు దరఖాస్తు చేసుకోవ డానికి అర్హులని అధికారులు తెలిపారు. అయితే రుణాలకు సంబంధించి ముఖ్యమైన 75 రకాల స్కీంలకు దరఖాస్తు చేసుకునే అవ కాశం కల్పించారు. అయితే శనివారం వరకు జిల్లాలో ఎస్సీ – 9,746, బీసీ – 16,632, మైనార్టీ – 13,655 దరఖాస్తులు వచ్చినట్లు ఆయా శాఖల అధికారులు వెల్లడించారు. సోమవారం చివరి రోజు కావడంతో దరఖా స్తులు పెరిగే అవకాశం ఉంది.

రామయ్యకు సువర్ణ పుష్పార్చన





నిత్యకల్యాణంలో పెద్ద ఎత్తున పాల్గొన్న జంటలు (ఇన్‌సెట్) స్వామివారి కల్యాణతంతు నిర్వహిస్తున్న అర్చకులు

భద్రాచలం: భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వా మివారి బ్రహ్మోత్సవాల సందర్భంగా నిలిపివేసిన నిత్యకల్యాణాలను ఆదివారం పునఃప్రారంభిం చారు. తొలుత తెల్లవారుజామున గర్భగుడిలో స్వామివారికి సుప్రభాత సేవ, సేవాకాలం, ఆరాధన తదితర పూజలు చేశారు. అనంతరం మేళ తాళాల నడుమ గర్భగుడి నుంచి ఊరేగింపుగా తీసుకొచ్చి బేడా మండపంలో కొలువుదీర్చారు. విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనం అనంతరం కంక ణధారణ, యజ్ఞోపవీత ధారణ, అమ్మవారికి కంక ణధారణ, యోక్త్రధారణ గావించి కల్యాణాన్ని శాస్త్రోక్తంగా జరిపారు. కాగా వరుస సెలవు దినాలు రావడంతో దేవస్థానంలో భక్తుల రద్దీ నెలకొంది. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు గోదావ రిలో పుణ్యస్నానాలు ఆచరించిన అనంతరం స్వామివారి మూలమూర్తులను దర్శించుకున్నారు. స్వామి ఆర్జిత సేవలు, నిత్యకల్యాణంలో సైతం భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. లడ్డూ కౌంట ర్ల వద్ద రద్దీ నెలకొంది.

విరిసిన హరివిల్లు



ఆకాశంలో విరిసిన హరివిల్లు వీక్షకులను ఆకట్టుకుంది. అశ్వాపురం మండలం మొండికుంట గ్రామం లో ఆదివారం సాయంత్రం ఈ దృశ్యం కనిపించింది.

–అశ్వాపురం

హత్యకు ప్రణాళిక.. ఐదుగురు అరెస్ట్



నిందితులను చూపుతున్న సీఐ భానుప్రకాశ్

ఖమ్మంఅర్బన్: వివాహేతర సంబంధం నేపథ్యంలో ఓ మహిళ భర్తను హత్య చేయించేందుకు ఐదుగురు కలిసి ప్రణాళిక రచించిన ఘటన వెలుగులోకి వచ్చిం ది. హత్యకు రూ.20 లక్షల సుపారీ ఇస్తానని, అం దులో అడ్వాన్స్‌గా రూ.ఐదు లక్షలు ఇచ్చినట్లు పోలీ సుల దర్యాప్తులో తేలింది. ఈ కేసులో ఐదుగురిని అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించినట్లు ఖమ్మంఅర్బన్ (ఖానాపురం హవేలీ) సీఐ భానుప్రకాష్ తెలిపారు. వివరాల్లోకి వెళితే.. ముదిగొండ మండలం సువర్ణ పురానికి చెందిన ఓ వివాహితకు అదే గ్రామానికి చెం దిన కొండూరి రామాంజనేయులు అలియాస్ రాము తో వివాహేతర సంబంధం ఉంది. ఈ విషయం ఆమె భర్తకు తెలిసి దంపతుల మధ్య విభేదాలు పెరిగాయి. ఈ క్రమంలో మహిళ భర్తను చంపేందుకు రామాంజ నేయులు ప్రణాళిక రచించాడు. ఖమ్మంరూరల్ మం డలం బారుగూడెం గ్రామానికి చెందిన దంతాల వెంక టనారాయణ అలియాస్ వెంకట్‌ను సంప్రదించి హ త్య విషయమై వివరించాడు. వెంకట్ తన స్నేహి తుడు, రౌడీషీటర్ అయిన పగడాల విజయ్‌కుమార్ అలియాస్ చంటిని పరిచయం చేశాడు. హత్యకు రూ.20 లక్షలు సుపారీగా ఒప్పుకొని, మొదటగా రూ.ఐదు లక్షలు అడ్వాన్స్‌గా తీసుకున్నారు. ఈ క్రమం లో మార్చి 12న ఖమ్మం నగరంలోని ధంసలాపురం వద్ద సదరు మహిళ భర్తను కిడ్నాప్ చేశారు. మిగతా డబ్బు కోసం రామును సంప్రదిస్తే స్పందించకపో వడంతో ఆమె భర్తను బెదిరించి రూ.1,50,000 నగ దు, బంగారు గొలుసు తీసుకొని వదిలేశారు. కాగా, సదరు వ్యక్తి ఏప్రిల్ 11న ఖమ్మంఅర్బన్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి, నగర ఏసీపీ రమణమూర్తి పర్యవేక్షణలో విచారణ చేపట్టారు. విశ్వ సనీయ సమాచారం మేరకు నిందితులు సువర్ణాపు రానికి చెందిన పొక్లెయిన్ ఆపరేటర్ కొండూరి రామాం జనేయులు, దంతాల వెంకటనారాయణ (కారుడ్రై వర్, బారుగూడెం, ఖమ్మంరూరల్), పగడాల విజ య్‌కుమార్ (చంటి – బైక్ మెకానిక్, అగ్రహారంకాల నీ, ఖమ్మం), వేముల కృష్ణ (బైక్ మెకానిక్, అగ్రహారం కాలనీ, ఖమ్మం), బుర్రి విజయ్ (డెకరేషన్ వర్కర్, బృ ందావన్‌కాలనీ పువ్వాడఅజయ్‌నగర్, ఖమ్మం) ఆది వారం నగర శివారులోని చెరుకూరి మామిడి తోటలో సమావేశమైనట్లు తెలుసుకొని అదుపులోకి తీసుకు న్నారు. వారి నుంచి రెండు కత్తులు, ఒక ఎయిర్ గన్, రూ.90,000 నగదు, 5 సెల్‌ఫోన్లు, కారు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ భానుప్రకాష్ వివరించారు.

రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలు

ఇల్లెందురూరల్: మండలంలోని బొజ్జాయిగూడెం శివారు సమ్మక్క గద్దెల వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలయ్యాయి. ఖమ్మం నుంచి తెల్లూరి ప్రసాద్, రవీందర్, బాబా ఫకృద్దీన్, జోయెల్ కారులో పాల్వంచకు బయలుదే రారు. సమ్మక్క గద్దెల వద్ద ఎదురుగా వచ్చిన లారీ నేరుగా కారును ఢీకొట్టడంతో కారులోని నలుగురు గాయపడగా.. వారిని 108 ద్వారా ఇల్లెందు ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు తెల్లూరి ప్రసాద్, రవీందర్‌కు తీవ్రంగా గాయాలు కావడంతో మెరుగైన వైద్యం కోసం ఖమ్మంకు సిఫార్సు చేశారు. బాబా ఫకృద్దీన్, జోయెల్ చేతి భాగంలో గాయాలయ్యాయి.

గడ్డివామి దగ్ధం

టేకులపల్లి: మంటలు చెలరేగి గడ్డివామి దగ్ధమైన ఘటన ఘటన మండలంలో ఆదివారం చోటుచేసు కుంది. బాధితుల కథనం ప్రకారం.. మండలం లోని కొత్తతండా(జీ)కు చెందిన రైతు బానోత్ కిషన్ తన పశువుల కోసం సుమారు 250 కట్టల గడ్డివామి ఇంటి సమీపంలో ఏర్పాటు చేసుకున్నారు. ఆది వారం ప్రమాదవశాత్తు గడ్డివామిపై నిప్పులు పడ టంతో మంటలు చెలరేగి వామి మొత్తం కాలిపో యింది. సమాచారం తెలుసుకున్న కొత్తగూడెం అగ్ని మాపక వాహనం వచ్చి మంటలు చుట్టుపక్కలకు వ్యాపించకుండా ఆర్పివేశారు. సుమారు రూ.25 వేలు నష్టం వాటిల్లిందని కిషన్ తెలిపారు.



దగ్ధమవుతున్న గడ్డివామి

షార్ట్ సర్క్యూట్‌తో ఇళ్లు దగ్ధం



కాలిపోతున్న గిరిజనుల ఇళ్లు

అశ్వారావుపేటరూరల్: గాలి దుమారంతో ఓ ఇం ట్లో జరిగిన విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా నాలుగు ఇళ్లు కాలిపోయిన ఘటన ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. మం డలంలకోని దురదపాడు జీపీ పాలగుంపు గ్రామా నికి చెందిన నల్లబెల్లి స్వప్న పూరింట్లో గాలి దుమారంతో ఒక్కసారిగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అయి మంటలు వ్యాపించాయి. ఇదే సమయంలో గాలి దుమారం రావడంతో అదే గ్రామానికి చెందిన మడకం రాము, కొర్సా భద్రమ్మ, గీగా బాబూ రావుకు చెంది పూరిళ్లకు మంటలు అంటుకొని పూర్తిగా ఆహుతయ్యాయి. ఆయా ఇళ్లలో ఉన్న ధాన్యం బస్తాలు, జీడిగింజలతోపాటు బియ్యం బస్తాలతోపాటు ఇతర సామగ్రి కాలిపోయయి. ఈ ప్రమాదంలో సుమారు రూ.10 లక్షల మేర ఆస్తి నష్టం వాటిల్లినట్లు బాధితులు వాపోతున్నారు. కాగా, ఘటన జరిగిన గ్రామానికి అగ్ని మాపక వాహనం ఆలస్యంగా చేరుకుందని, దీంతో తీరని నష్టం జరిగినట్లు బాధితులు చెబుతున్నారు.

లోన్ పేరుతో డబ్బులు వసూలు చేసిన వ్యక్తిపై కేసు

పాల్వంచ: ప్రైవేట్ బ్యాంక్‌లో లోన్ ఇప్పిస్తానని చెప్పి డబ్బులు వసూలు చేసిన వ్యక్తిపై పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసుల కథనం మేరకు.. పట్టణంలోని వెంకటేశ్వర హిల్స్ కాలనీకి చెందిన భాషబోయిన అశోక్‌కుమార్‌కు వద్దని చెప్పినా వినకుండా తిప్పరపు విజయ్ అనే వ్యక్తి రూ.20 లక్షల లోన్ ఇప్పిస్తానని ఒప్పించాడు. 20 రోజుల్లో వస్తుందని, ముందస్తు రూ.3,19 లక్షలు ఇవ్వాలని చెప్పాడు. దీంతో అశోక్‌కుమార్ డబ్బు లను గత డిసెంబర్‌లో ఇచ్చాడు. అయినప్పటికీ లోన్ రాకపోవడంతో మోసపోయినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో ఎస్‌ఐ సుమన్ అజయ్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వివాహిత బలవన్మరణం

మహబూబాబాద్‌లో ఘటన

మహబూబాబాద్ రూరల్ : పాల్వంచకు చెం దిన ఓ వివాహిత ఉరి వేసుకుని బలవన్మర ణానికి పాల్పడిన ఘటన మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. పాల్వంచ పట్టణానికి చెందిన శ్రీపాద రవిచంద్ర, నవ్య దంపతులు కొద్ది నెలల క్రితం మహ బూబాబాద్ జిల్లా కేంద్రానికి వచ్చి స్థిరప డ్డారు. నర్సంపేట బైపాస్ రోడ్‌లో రెడీమేడ్ షాప్ నిర్వహిస్తున్నారు. ఆదివారం ఉదయం వివాహ వేడుకకు హాజరై సాయంత్రం వచ్చారు. రవిచంద్ర షాపులో ఉండగా నవ్య ఇంట్లోకి వెళ్లింది. కాసేపటి తర్వాత రవిచంద్ర ఇంట్లోకి వెళ్లి చూడగా నవ్య ఉరేసుకుని ఆత్మ హత్యకు పాల్పడి కనిపించింది. విషయం తెలుసుకున్న టౌన్ సీఐ పెండ్యాల దేవేందర్, ఎస్సై బి.విజయ్ కుమార్ ఘటనా స్థలికి చేరు కుని నవ్య మృతదేహాన్ని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించారు. కాగా, నవ్య ఆత్మహ త్యకు గల కారణాలు తెలియలేదని, ఈ ఘటనపై ఇంకా ఫిర్యాదు అందలేదని సీఐ దేవేందర్ పేర్కొన్నారు.

పోషకాహార లోపంతో బాలుడు మృతి?



బాలు (ఫైల్)

అశ్వారావుపేటరూరల్: పోషకాహారం, అనారోగ్య కారణా లతో ఓ వలస గొత్తికోయ బాలుడు మృతి చెందాడు. స్థాని కుల కథనం ప్రకారం.. మండలంలోని చెన్నా పురం అటవీ ప్రాంతం లో గల చెన్నాపురం కాలనీ గ్రామానికి చెందిన యమ్లా బంటి కుమారుడు బాలు (2) ఏడా దికాలంగా ఉదరం పెరిగి అనారోగ్యంతో బాధ పడుతున్నాడు. కాగా, ఆదివారం బాలుడు తీవ్ర అస్వస్థతకు గురై వాంతులు చేసుకోవడంతో పరిస్థితి విషమించింది. గమ నించిన తల్లిదండ్రులు ఆస్పత్రికి తరలిస్తున్న క్రమంలో మృతిచెందాడు.

ఇది సీసీ రహదారే

ఏడాదికే ఆనవాళ్లు కోల్పోయి కంకర తేలిన రోడ్డు

అశ్వాపురం: నాణ్యతకు తిలోదకాలు ఇవ్వడంతో నిర్మించిన ఏడాదికే సీసీ రోడ్లు ఆనవాళ్లు కోల్పోతు న్నాయి. జిల్లాలో పలుచోట్ల కంకరతేలి, బీటలువారి దర్శనమిస్తున్నాయి. అశ్వాపురం మండల పరిధిలోని మారుమూల గిరిజన గ్రామమైన సంద్ర లబోడు గ్రామంలో గత అసెంబ్లీ ఎన్నికల ముందు గత ప్రభుత్వంలో హడావుడిగా సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టారు. తురం బాయమ్మ ఇంటి నుం చి తెల్లం లక్ష్మయ్య ఇంటి వరకు రూ.5 లక్షల సీడీపీ నిధులతో నిర్మించారు. అధికారుల పర్యవేక్షణ లేక పోవడంతో కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా పనులు చేపట్టారు. ఇసుక ఎక్కువ సిమెంటు తక్కువ వేసి నాసిరకంగా నిర్మించడంతో ఏడాదికే సీసీ రోడ్డు పూర్తిగా ఆనవాళ్లు కోల్పోయింది. కంకర పూర్తిగా తేలింది. గ్రామంలో మరో రోడ్డు కూడా ఇదేవిధం గా నాసిరకంగా నిర్మించారు. దీంతో రోడ్డుపై నడవ లేక స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుపై తేలిపోయిన కంకర ఎత్తిపోయాల్సివస్తోందని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారు లు స్పందించి కాంట్రాక్టర్‌తో మరమ్మతులు చేయిం చాలని కోరుతున్నారు.



ఏడాదిలోనే కంకర రోడ్డుగా మారిన సీసీ రోడ్డు

రెండేళ్లకే బీటలు..

అశ్వారావుపేటరూరల్: మండలంలోని దురద పాడు గ్రామ పంచాయతీ గాద్రాల కాలనీలో రెండేళ్ల క్రితం ఉపాధి హామీ పథకం నిధులు సుమారు రూ.5 లక్షలతో సీసీ రోడ్డు నిర్మిం చారు. స్థానిక పంచాయతీ రాజ్ శాఖ అధికారు లు పనులను పర్యవేక్షించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించగా, అశ్వారావుపే టకు చెందిన ఓ కాంట్రాక్టర్ పనులు చేపట్టారు. నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించలే దని, సమీపంలో ఉన్న వాగు నుంచి నాసిరకం ఇసుక, ఇతర మెటీరియల్ కూడా నాసిరకంగా వాడటంతో నిర్మించిన రెండేళ్లకే రహదారి బీటలు వారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. రహదారి సుమారు 100 మీటర్లు ఉండగా, దాదాపు 60 మీటర్ల వరకు రోడ్డు మధ్యలో పెద్ద పెద్ద బీటలు ఏర్పడ్డాయి. రోడ్డు నిర్మించాక క్వాలిటీ కంట్రోల్ అధికారులు తనిఖీ చేశారా.? తనిఖీ చేసినట్లు నివేదిక ఇచ్చి సదరు కాంట్రాక్ట ర్‌కు బిల్లుల చెల్లింపులు చేశారా.? అనే అనుమా నాలు స్థానికుల్లో వ్యక్తమవుతున్నాయి. కాగా పంచాయతీ రాజ్ డీఈఈ శ్రీధర్‌ను వివరణ కోరగా.. సీసీ రోడ్డుకు బీటలు వచ్చిన విషయం తన దృష్టికి రాలేదని, తక్షణమే పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటానని తెలిపారు.



గాద్రాల కాలనీలో బీటలువారిన బీటీ రోడ్డు

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

తిరుమలాయపాలెం: మండలంలోని సుబ్లేడు జిల్లా పరిషత్ పాఠశాలలో 2005 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వ హించారు. నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఆనాటి హెచ్‌ఎం ఎం.శ్రీనివాస్ ఉపాధ్యాయులు వెం కట్, నారాయణ, పుల్లారావు, రఘునాథ్, బ్రహ్మాచా రి, కిరణ్‌కుమార్, వెంకటేశ్వర్లు, లక్ష్మీకుమారి, భాగ్య రేఖ, వసుంధరను సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు యాతాకుల నాగేశ్వరరావు, ఎం .శ్రీకాంత్, శ్రీనాథ్, స్వరూప పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



సోహెల్ (ఫైల్)

నేలకొండపల్లి: రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. ముదిగొండ మండలంలోని పండ్రేగిపల్లి గ్రామానికి చెందిన షేక్ సోహెల్ (25) సూర్యాపేట జిల్లాలోని మఠంపల్లిలో బంధువుల ఇంటికి బైక్‌పై వెళ్తున్నాడు. ఆదివారం తెల్లవారుజామున నేలకొండపల్లిలోని ప్రభుత్వ కాలేజీ సమీపంలోకి రాగానే జాతీయ రహదా రిపై మరమ్మతుల కోసం ఆగి ఉన్న ట్రాక్టర్‌ను ఢీకొట్టి.. అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి సోదరుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ట్రాక్టర్ యాజమానిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

లైంగిక వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్య



మమత (ఫైల్)

బూర్గంపాడు: లైంగిక వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఆదివారం నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో చోటుచేసుకుంది. మృ తురాలి కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. గ్రామా నికి చెందిన మిర్యాల మమత (28)కు తొమ్మిదేళ్ల కిం దట మిర్యాల అశోక్‌తో వివాహం జరిగింది. వీరికి ఎని మిదేళ్ల పాప ఉంది. కొన్ని నెలలుగా అదే గ్రామానికి చెందిన దుర్గాప్రసాద్ అనే యువకుడు మమతను లైం గిక వేధింపులకు గురిచేస్తున్నాడు. ఈ క్రమంలో గొడవలు కూడా జరిగాయి. దుర్గాప్రసాద్ వేధింపులు, బెదిరింపులు ఎక్కువ కావటంతో ఆమె రెండు రోజుల కిందట ఎలుకల మందు తాగింది. కుటుంబ సభ్యులు భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించగా ఆదివారం మృతి చెందింది. మృ తురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.